RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 301 పేజీలు - 08 శుక్రవారం 25 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## 22ఏ భూముల వ్యవహారంపై
# కొత్త కమిటీ

● పలు జిల్లాల్లో భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై విచారణకు ప్రభుత్వం నిర్ణయం




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** తెలంగాణలో 22ఏ భూముల వ్యవహారంతో పాటు పలు జిల్లాల్లోని భూములకు సంబంధించిన అక్రమాలు, నిబం ధనల ఉల్లంఘనలపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 16న శాసనసభలో 22ఏ భూముల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ అనంతరం మరింత లోతైన పరిపాలనా విచారణ అవసరమని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీకి కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ ఎ. శ్రీదేవసేన అధ్యక్షురాలిగా వ్యవహరించనున్నారు. రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సభ్యులుగా ఉంటారు. సంబంధిత జిల్లాలకు మిగతా2లో...



## నెల రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా తనిఖీలు

- మంత్రి దామోదర కీలక ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** ప్రతి ఆస్పత్రి కూడా ఫైర్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ మెయింటనెన్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లోనూ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను పటిష్టంగా అమలు చేసేలా సమగ్ర గైడ్‌లైన్స్ రూపొందించాలని అధికారులను రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులు, సిబ్బందిని సురక్షితంగా తరలించేలా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో నెల రోజుల్లో ఫైర్, ఎలక్ట్రికల్, స్ట్రక్చరల్ సేఫ్టీల ఆడిట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆస్పత్రుల్లో ఫైర్, ఎలక్ట్రికల్, స్ట్రక్చరల్ సేఫ్టీలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇక నుంచి ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీలపై ప్రతి ఆరు నెలలకోసారి, భవనాల నిర్మాణ పటిష్టతపై

మిగతా2లో...

# వెల్‌కమ్...కామ్రేడ్

● జిన్‌పింగ్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం ● స్వయంగా ఆహ్వానించిన ట్రంప్



**తొలి అక్షరం/వాషింగ్టన్ సెప్టెంబర్ 24 :** వాణిజ్యం, సాంకేతికత, తైవాన్, ఇరాన్ వంటి అంశాలపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికాలో చైనా అధినేత జిన్‌పింగ్ పర్యటన ప్రారంభమైంది. అగ్ర రాజ్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు పరీక్ష పెట్టే మూడు రోజుల పర్యటన కోసం వాషింగ్టన్ చేరుకున్న జిన్‌పింగ్‌కు మిగతా2లో...

## దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- హైకోర్టు తీర్పులో జోక్యానికి నిరాకరణ.. పిటిషన్ కొట్టివేత



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సంబం ధించిన అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించినట్లు పేర్కొంటున్నా రు. ఒక రాజకీయ పార్టీ నుంచి ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం మరో పార్టీ మిగతా2లో...




## జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

- ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** దేశ వ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే సర్ సర్వే పై కేంద్ర ఎన్నికల కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయని జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. దీంతో ప్రధాన ఎన్నికల మిగతా2లో...

## నీటి సంపుల్లో పడి ఇద్దరు బాలుర మృతి

- మహబూబ్‌నగర్ జిల్లాలో విషాదం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలురు నీటి సంపుల్లో పడి మృతి చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్రలో బీహార్‌కు చెందిన ఎనిమిదేళ్ల ఆర్యన్ నీటి సంపులో పడి మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరో ఘటనలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం తిరుమలగిరికి చెందిన 13 ఏళ్ల హనుమంతు కొండారెడ్డిపల్లి మిగతా2లో...

## జూరాలకు కృష్ణా జలాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో వానాకాలం పంటలను కాపాడటంతో పాటు తాగునీటి అవసరాలు తీర్చేందుకు కృష్ణా జలాలను జూరాల ప్రాజెక్టుకు విడుదల చేయించినట్లు రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గురువారం వనపర్తి కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కృష్ణా జలాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగు, తాగునీటి అవసరాల కోసం సుమారు 18.19 టీఎంసీల నీరు అవసరమవుతుందని తెలిపారు. ప్రస్తుతం జూరాలలో ఉన్న సుమారు 7 టీఎంసీల నీటితో పాటు కర్ణాటక నుంచి వచ్చే నీరు, ఇతర వరద

మిగతా2లో...

## ఆయిల్‌పామ్ రైతులకు దెబ్బ

- సుంకం తగ్గింపుపై మంత్రి తుమ్మల ఆగ్రహం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బ తీసేలా కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల గురువారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు రైతులను ఆయిల్ పామ్

మిగతా2లో...

## 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

- కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే



2లో



## నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

● దానంపై సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు : హరీశ్‌రావు ● పరువు నష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వాళ్లు బురదలో ఉండి.. ఆ బురదను తమకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఎవరినీ వదిలిపెట్ట బోమని హెచ్చరించారు. తాను క్షుద్రపూజలు చేయిస్తున్నానని ఆరోపించిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేసిన హరీశ్‌రావు.. ఈ కేసు విచారణకు గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు

మిగతా2లో...

# 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ భారతదేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించారని డిప్కే ఆరోపించారు. ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, ఎవరు ఓటు వేయాలి , ఎవరు వేయకూడదు అనే విషయాన్ని ప్రభుత్వమే నిర్ణయిస్తోందని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా 13 కోట్లకు పైగా ఓట్లు తొలగించబడ్డాయి. ఇది చిన్న సంఖ్య కాదు, ఈ తొలగింపు మొత్తం ఓట్లలో సుమారు 13-14 శాతానికి సమానమని తెలిపారు.ఈ నేపథ్యంలో తాజా పత్రికా సమావేశంలో అభిజీత్ దీప్కే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మండిపడ్డారు. ఈ ఉదంతాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలోనే అతిపెద్ద దేశద్రోహి అని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.

# నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 30న తన స్టేట్‌మెంట్‌ను నమోదు చేస్తామని కోర్టు చెప్పిందన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడాలని స్పీకర్ ప్రయత్నించారని, కానీ.. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు ఆ ఎమ్మెల్యేలకు గుణపాఠంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతైనా వారికి కనువిప్పు కలగాలన్నారు. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరిస్తానన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇప్పుడేమి చేస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో ఆయన రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చినా స్పీకర్ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు మాటలతో కాలం గడుపుతున్నారని, రాష్ట్రం తిరోగమ నం దిశలో పయనిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో పేరు చెప్పి చేతులు దులుపుకొంటున్నారని, ప్రతిపక్షం గా ప్రభుత్వాన్ని నిలదీస్తే సహించలేక పోతున్నారని అన్నారు.

# నెల రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికోసారి ఆడిట్‌లు నిర్వహించాలనీ, ఆడిట్‌లో గుర్తించిన లోపాలను నివేదికలకే పరిమితం చేయకుండా నిర్దిష్ట టైమ్‌బాండ్‌తో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.**సమగ్ర గైడ్‌లైన్స్, చెక్‌లిస్ట్‌తో జీవో**ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీకి సంబంధించి అన్ని అంశాలను కవర్ చేసేలా సమగ్ర గైడ్‌లైన్స్, స్టాండర్డ్ చెక్‌లిస్ట్‌తో ప్రత్యేక జీవో జారీకి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఫైర్ అలారం, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్స్, హైడ్రెంట్స్, స్ప్రింక్లర్ సిస్టమ్, ఫైర్ వాటర్ లైన్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్స్, ఎమర్జెన్సీ లైటింగ్, ఎలక్ట్రికల్ ప్యానెల్స్, వైరింగ్, డీజీ సెట్లు, ఏసీ యూనిట్లు, ఆక్సిజన్ సప్లై వ్యవస్థలు తదితర అంశాలతో పాటు ఎమర్జెన్సీ రెస్పాన్స్, ఎవాక్యుయేషన్ ప్రోటోకాల్స్‌ను కూడా చెక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు. ప్రతి ఆస్పత్రిని కూడా సెన్సిటివ్, నాన్-సెన్సిటివ్ జోన్లుగా విభజించాలనీ, సెన్సిటీవ్ జోన్లలో ప్రత్యేక భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి సిబ్బందికి క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించి శిక్షణ ఇవ్వాలని సూచించారు.

# 22ఏ భూముల వ్యవహారంపై కొత్త కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన అంశాలను పరిశీలించే సమయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా కమిటీలో భాగస్వాములుగా వ్యవహరించనున్నారు. **పలు అంశాలపై సమగ్ర విచారణ**కమిటీ కేవలం 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ భూములు, మిగులు భూములు, అసైన్డ్ భూములు, జాగీర్, భూదాన్, ఇనాం, అటవీ భూములు, భూసేకరణ, పునరావాసం, నీటి వనరులు, వాటి పరీవాహక ప్రాంతాలు, భూ రికార్డులకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించనుంది. చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారిక ఆదేశాల ఉల్లంఘనలు జరిగాయా అనే అంశాన్ని పరిశీలించి బాధ్యతను నిర్ధారించడంతో పాటు అవసరమైన చర్యలను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. విచారణకు అవసరమైన పత్రాలు, రికార్డులు, సమాచారాన్ని ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా, జిల్లా కలెక్టర్ల నుంచి, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలోని ఇతర సంస్థల నుంచి కోరే అధికారం కమిటీకి ప్రభుత్వం కల్పించింది. అవసరాన్ని బట్టి నిర్దిష్ట అంశాలపై మధ్యంతర నివేదికలను కూడా సమర్పించవచ్చు. తుది నివేదికను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. **పలు జిల్లాల్లోని భూములపై దృష్టి** ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివిధ జిల్లాల్లోని పలు భూ వ్యవహారాలను పరిశీలనకు చేర్చినట్లు నివేదికలు వెల్లడించాయి. సిద్దిపేట, రంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర జిల్లాల్లోని భూములకు సంబంధించిన అంశాలు ఇందులో ఉన్నట్లు సమాచారం. ఇందులో మాజీ ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, అనుబంధ వ్యక్తులు లేదా సంస్థలకు సంబంధించిన భూములపై వచ్చిన ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇవి విచారణలో పరిశీలించాల్సిన ఆరోపణలు మాత్రమేనని, కమిటీ తుది నిర్ధారణ చేయాల్సి ఉంది.**గతంలో మరో కమిటీ ఏర్పాటు** ఇదిలా ఉండగా, 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సెప్టెంబర్ 18న మరో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీకి భూపరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేశ్‌కుమార్ అధ్యక్షుడిగా, న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, రిజిస్ట్రేషన్లు-స్టాంపుల శాఖ ఉన్నతాధికారి రాజీవ్‌గాంధీ హనుమంతు సభ్యులుగా నియమితులయ్యారు. 22ఏకు సంబంధించిన 12 రకాల సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించడం ఆ కమిటీ ప్రధాన ఉద్దేశం. తాజాగా ఏర్పాటు చేసిన కమిటీ మాత్రం 22ఏ అంశం తో పాటు పలు రకాల భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించనుంది. దీంతో రాష్ట్రంలో భూములకు సంబంధించిన వివాదాలు, నిషేధిత జాబితా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ రికార్డుల అంశాలపై ప్రభుత్వం విస్తృతంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# ఆయిల్‌పామ్ రైతులకు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సాగు వైపు ప్రోత్సహిస్తూ.. మరో వైపు విదేశీ పామాయిల్ దిగుమతులకు అనుకూలంగా సుంకాన్ని తగ్గించడం ద్వంద్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. క్రూడ్ పామాయిల్ పై మొత్తం దిగుమతి సుంకాన్ని 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గించడం వల్ల విదేశీ పామాయిల్ కు పోటీ ప్రయోజనం పెరిగి, దేశీయంగా ఆయిల్‌పామ్ గెలల ధరలపై ఒత్తిడి పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కోరుతున్న సమయంలో కేంద్రం సుంకాన్ని తగ్గించడం బాధ్యతారాహిత్యమైన నిర్ణయమన్నారు. ఆయిల్ పామ్ సాధారణ సీజనల్ పంట కాదని, రైతులు ఏళ్లపాటు పెట్టుబడులు పెట్టి సాగు చేసే దీర్ఘకాలిక పంట అని తుమ్మల తెలిపారు. మొక్కలు నాటిన వెంటనే ఆదాయం రాదని, నీరు,ఎరువులు,నిర్వహణపై నిరంతరం ఖర్చు చేయాల్సి ఉంటుందని వివరించారు.ఇలాంటి పంటకు మార్కెట్, ధరల విషయంలో విధాన పరమైన స్థిరత్వం అవసరమన్నారు. దిగుమతి విధానాల్లో తరచూ మార్పులు చేస్తే రైతుల్లో నమ్మకం దెబ్బ తింటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో 88 వేలకు పైగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. పెట్టుబడి రాయితీలు, మొక్కల విస్తరణ,డ్రిప్ ఇరిగేషన్, మౌలిక వసతులు, ప్రాసెసింగ్ యూనిట్లు, రిఫైనరీల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కేంద్రం కూడా ఎన్ఎంఇఓపి పథకం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ ఉత్పత్తిని పెంచి, వంట నూనెల దిగుమతులపై ఆధార పడటాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఒక వైపు సాగు విస్తరణకు లక్ష్యాలు నిర్దేశిస్తూ, మరో వైపు దిగుమతులను ప్రోత్సహించే విధానాలు తీసుకోవడం వల్ల రైతుల్లో నమ్మకం దెబ్బ తింటుందని అన్నారు. తాజా ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర కల్పించాలన్నది రాష్ట్ర రైతుల దీర్ఘకాలిక డిమాండ్ అని తుమ్మల తెలిపారు.



# సింగరేణిలో రూ.1600 కోట్ల బొగ్గు కుంభకోణం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పడిపోయిందని, అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తీవ్ర స్థాయిలో మండిపడింది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తదితర నేతలు గురువారం సింగరేణి సీఎండీకి వినతి పత్రం సమర్పించారు. గతంలో 70 మిలియన్ టన్నులున్న ఉత్పత్తి ఇప్పుడు 58కి పడిపోవడం, థర్మల్ ప్లాంట్ కు నాసిరకం బొగ్గు సరఫరా చేస్తూ పొరుగు రాష్ట్రాలకు మేలైన బొగ్గును అమ్ము కోవడం వల్లే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం తలెత్తిందని వారు ఆరోపించారు. సంస్థలో ఏకంగా రూ.1600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయం కావడంపై సీఏజీతో సమగ్ర విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్లాంట్లకు తక్షణమే నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

# వెల్‌కమ్...కామ్రేడ్

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనస్వాగతం పలికారు. మూడు సంవత్సరాల తర్వాత అమెరికాలో జిన్‌పింగ్ జరుపుతున్న తొలి పర్యటన పెద్ద పురోగతిని అందిస్తుందన్న అంచనాలు లేకపోయినప్పటికీ ఇరు దేశాల మధ్య 11 నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాన్ని పొడిగించేందుకు అంగీకారం కుదిరింది. నవంబరులో ఈ ఒప్పందం కాలపరిమితి ముగియాల్సి ఉండగా వచ్చే సంవత్సరం జనవరి 10వ తేదీ వరకూ దీనిని పొడిగించాలని అంగీకారానికి వచ్చామని అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెస్సెంట్ చెప్పారు. చైనా ఉప ప్రధాని హే లిఫెంగ్‌తో బెస్సెంట్ జరిపిన తాజా చర్చల అనంతరం ఒప్పందం పొడిగింపుపై అంగీకారం కుదిరింది.

# జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై ప్రతిపక్షాలు తమ విమర్శలను తీవ్ర తరం చేశాయి. తాజాగా బీజేపీ, చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓట్లను దొంగిలిస్తున్నారని, దీనివల్ల ఎంపీలు చేసిన చట్టాలు చట్టవిరుద్ధం అవుతాయని ఆయన అన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో గాంధీ మాట్లాడుతూ..కుమార్‌ను దేశద్రోహిగా అభివర్ణించారు.

ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం "నాశనం అవుతుంటే" కాంగ్రెస్ మౌనంగా చూస్తూ ఉండదని హెచ్చరించారు.

# దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

తరపున కొనసాగుతున్న అంశం ఈ వ్యవహారంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. పార్టీ మార్పు నేపథ్యంలో దానం నాగేందర్ అనర్హతకు సంబంధించిన పిటిషన్‌పై హైకోర్టు గతంలో విచారణ జరిపి తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు కారణాలు లేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసినట్లు సమాచారం.

ఒక పార్టీ గుర్తుపై ఎన్నికల్లో గెలిచి అనంతరం మరో పార్టీకి మారడం, దానికి సంబంధించిన అనర్హత నిబంధనలు చట్టసభ సభ్యులకు వర్తిస్తాయని కోర్టు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.చట్టసభ సభ్యుల పార్టీ మార్పులకు సంబంధించిన అంశాల్లో రాజ్యాంగంలోని పదో షెడ్యూల్, అనర్హత నిబంధనలు కీలకంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ వ్యవహారంపై వెలువడిన సుప్రీంకోర్టు నిర్ణయం రాజకీయ, న్యాయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

# నీటి సంపుల్లో పడి ఇద్దరు బాలుర మృతి

(మొదటి పేజీ తరువాయి)

శివారులో నీటి సంపులో పడిన మేకను రక్షించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. బంధువులు బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా,
అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# జూరాలకు కృష్ణా జలాలు

(మొదటి పేజీ తరువాయి)

జలాలను జాగ్రత్తగా వినియోగిస్తే పంటలు, తాగునీటి అవసరాలను తీర్చవచ్చన్నారు. డిస్ట్రిబ్యూటరీల వారీగా సమానంగా నీటిని విడుదల చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. లష్కర్లు, ఇతర సిబ్బందిని వినియోగించి ఆన్-ఆఫ్ పద్ధతిలో క్రమబద్ధంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. రైతులకు ముందుగానే వారాబందీపై సమాచారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. నవంబర్ 27 వరకు ఈ విధానంలో నీటిని విడుదల చేస్తే వానాకాలం పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.**కర్ణాటక సీఎంకు ధన్యవాదాలు** కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించిన అనంతరం ఎమ్మెల్యేల బృందం కర్ణాటకకు వెళ్లి నీటి విడుదలపై చర్చించిందని జూపల్లి తెలిపారు. అనంతరం జూరాలకు కృష్ణా జలాలు విడుదల చేయించినందుకు కర్ణాటక సీఎంకు జిల్లా రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా అందుబాటులో ఉన్న నీటిని అత్యవసర ప్రాంతాలకు వినియోగించాలని మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు సూచించారు. కోయిల్‌సాగర్ నింపేందుకు రెండు మోటార్లు వెంటనే ఆన్ చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 24:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది.ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు.దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. దీనిపై తెలంగాణ హైకోర్టును బీజేపీ ఆశ్రయిస్తే.. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిందని.. దీన్ని సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందని అన్నారు.ఈ తీర్పు ఒక్క కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చట్టవ్యతిరేకంగా అనుసరిస్తున్న పార్టీ ఫిరాయింపుల రాజకీయాలకు ఇది ఓ గుణపాఠమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడం.. వారికి మంత్రిపదవులు ఇవ్వడం తెలంగాణ రాజకీయాల్లో ఈ రెండు పార్టీలు ఓ దురదృష్టకరమైన సంస్కృతిగా మార్చారని మండిపడ్డారు. ప్రజా తీర్పును కాలరాయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో పోటీ పడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులను విమర్శించడం అధికారంలోకి వచ్చాక అదే ఫిరాయింపులను ప్రోత్సహించడం ఈ రెండు పార్టీల రాజకీయ ద్వంద్వ వైఖరికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రజా తీర్పును తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా కాల రాస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అవకాశవాద రాజకీయాలకు సుప్రీంకోర్టు తీర్పు స్పష్టమైన హెచ్చరిక అని తెలిపారు.దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవి అనర్హత కారణంగా ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిందని పేర్కొన్నారు. ఇప్పుడు ఖైరతాబాద్ ప్రజలు.. అవకాశవాద, స్వార్థ, ఫిరాయింపు రాజకీయాలకు వ్యతిరేకంగా తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం రానుందని అన్నారు.

# వర్షపు నీటితో మోకాలు లోతులో మునిగిన వడ్డెకొతపెల్లి ఆయుర్వేదిక హాస్పిటల్

- పట్టించుకోని ఆయుష్మాన్ భారత్ వైద్య అధికారులు
- తడిచి ముద్దయిన ఆయుర్వేద మందులు ఫర్నిచర్






**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 24:** మండలం లోని వడ్డెకొతపెల్లి గ్రామం లొ ప్రభుత్వ ఆయుర్వేద దవాఖానాలొ గురువారం కురిసిన భారీ వర్షాలతో వర్షపు నీరు దవాఖానలొ మందులు ఫర్నిచర్ నీట మునిగిపోయాయి రోజు దవాఖాన కు వచ్చే రోగులకు వైద్య సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనీ నీటిలోంచి వెళ్లాల్సి వస్తుంది దవఖానంలోకి వర్షపు నీరు చేరడంతో వైద్య పరికరాలు మందులు ఫర్నిచర్ ఇతర విలువైన వస్తువులు తడిచి ముద్ద అయిపోయినాయి గ్రామంలో ఉన్న స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ నీరు ఎక్కువ సేపు నిలిచిపోతే పెద్ద మొత్తంగా దావకాన భవనానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదని గ్రామస్తులు తెలిపారు నీరు నిలిచిపోవడంతో దోమలు ఈగలు వృద్ధి చెంది పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ఈ యొక్క దవఖానలో నెలకొన్న పరిస్థితిని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.మరియు డీఎంహెచ్వో రవి రాథోడ్. సంబంధిత ఆయుర్వేద వైద్యాధికారులు తక్షణమే పరిశీలన చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పులిగిల్ల దేవాలయం లాంటి స్కూల్లో అసాంఘిక కార్యకలాపాలు

- పహరీ గోడ ఉన్నపటికీ సీసీ కెమెరాలు తొలగించి మద్యం అడ్డాలుగా మారుస్తున్న ఆకతాయిలు
- ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్న కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి బండారి స్వప్న రాము



**తొలి అక్షరం/వలిగొండ, సెప్టెంబర్ 24:** పులిగిల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి మద్యం సీసాలను మాంసం ముక్కలను అక్కడే వొదిలేసి వెళ్లారు దీనిని ఉదయం గమనించిన విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్థుల దృష్టికి తీసుకువచ్చారు ఈ సంఘటన మీద పులిగిల్ల సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి బండారి రాము స్వప్న మాట్లాడుతూ ఇలాంటి ఘటనల పాఠశాలల్లో జరగడం నిజంగా బాధాకరం అన్నారు ఇవి పిల్లల చదువు మీద తీవ్ర ప్రభావం చూపుతాయని ఇలాంటి వారి మీద చర్యలు తీసుకోకపోతే ప్రశాంతమైన వాతావరణం లో పిల్లలు చదువుకునే హక్కుని విస్మరిం చినట్లే అన్నారు ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు పునరావృతం కాకుండా స్థానిక సర్పంచ్ మరియు అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు స్థానిక వలిగొండ పోలీస్ స్టేషన్ లో కూడా దీనికి సంబంధించి పిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలియచేసారు.

# ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే ఆవిర్భవ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి



**తొలి అక్షరం/వలిగొండ, సెప్టెంబర్ 24:** ఈనెల 27న యాదగిరిగుట్టలో జరిగే ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవాధ్యక్షుడు కల్లెం లక్ష్మారెడ్డి లు పిలుపునిచ్చారు. గురువారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షలకై గత తొమ్మిది సంవత్సరాలుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమకారుల హక్కులను మేనిఫెస్టోలో పెట్టించిన ఘనత ఉద్యమకారుల పోరందేనని, ఈనెల 27న యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణంలో జరిగే తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారుడు బొడిగె సుదర్శన్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి,కదిరేణి స్వామి, ఐటి పాముల పుష్పమ్మ, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్, ఉక్కుర్తి స్వామి, పారుపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే, ఇంజనీర్స్ డే వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** రామన్నపేట లైన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో టీచర్స్ డే ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్-2 లయన్ వెంకటేశ్వరరావు గూడపూరి హాజరయ్యారు.సన్మాన గ్రహీతలుగాఇంజనీర్లు డిఈ వెంకటేశం , సందీప్ రెడ్డి ఆశిష్ రాఘవ పాల్గొని సన్మానం అందుకున్నారు.అదేవిధంగా ఉపాధ్యాయుల విభాగంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రహత్ ఖానం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జగదీష్ , కే. కోటేష్ , కే. శేఖర్ , పల్లె మోహన్ రెడ్డి , ఎం. శ్రీనివాస్ రెడ్డి , మస్తాన్ తదితరులు సన్మానం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షులు డాక్టర్ భాస్కరరావు, సెక్రెటరీ లయన్ మహ్మద్ ఉస్మాన్, ట్రెజరర్ లయన్ గంటల నరేందర్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ జినుకల ప్రభాకర్, రీజియన్ చైర్ పర్సన్ లయన్ సంజీవరెడ్డి సిరిగిరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కృష్ణారెడ్డి యాపాల, లయన్ గుత్తా నర్సిరెడ్డి, బొడ్డు శంకరయ్య, సురేందర్ రావు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరపిలేని వర్షంతో నీట మునిగిన పత్తి, మిరప పంటలు

- పొలాల్లో నిలిచిన వర్షపు నీరు.. పంటలకు నష్టం వాటిల్లే అవకాశం.. ఆందోళనలో రైతులు






**తొలి అక్షరం/ఏన్కూర్ సెప్టెంబర్ 24:** ఏన్కూర్ మండలంలో గురువారం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో పత్తి, మిరప పంటలు నీటమునిగాయి. ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షంతో వ్యవసాయ పొలాల్లో పెద్దఎత్తున నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి, మిరప సాగుకు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల రూపంలో భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు.. పంట కీలక దశలో వర్షం కురవడంతో దిగుబడిపై ప్రభావం పడుతుందేమోనని ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా పొలాల్లో నీరు బయటకు వెళ్లే మార్గం లేక వరుసల మధ్య నిలిచిపోవడంతో పంటల మొదళ్ల వద్ద అధిక తేమ ఏర్పడింది. వర్షం మరింత కొనసాగితే పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. నీటిముంపునకు గురైన పత్తి, మిరప పంటలను వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని అంచనా వేయాలని, నీటిని త్వరగా బయటకు పంపే మార్గాలపై సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అలాగే పంటల్లో తెగుళ్లు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, నష్టం జరిగినట్లయితే సమగ్రంగా సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# విధి నిర్వహణలో ఎస్ఐ మృతి బాధాకరం

- బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి
- రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికరం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం , సెప్టెంబర్ 24, ( తొలి అక్షరం) :** విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదానికి గురై రామవరం (కొత్తగూడెం టూటౌన్) ఎస్ఐ కునుసోతు వెంకన్న మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన వినాయక నిమజ్జన బందోబస్తు విధులకు హాజరై, కర్తవ్య నిర్వహణలో ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీకొన్న దుర్ఘటనలో ఎస్ఐ వెంకన్న మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజా రక్షణ కోసం బాధ్యతాయుతంగా సేవలందిస్తూ అకాల మరణం చెందడం పోలీసు శాఖతో పాటు సమాజానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ, శోకతప్త హృదయులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అధికారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, తగిన ఆర్థిక సహాయంతో పాటు ఆ కుటుంబానికి కొండంత అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే కూనంనేని ఆకాంక్షించారు.

# అర్హులైన నిరుపేదలకే ఇళ్ల కేటాయింపు

- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (తొలి అక్షరం) :** అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే తమ లక్ష్యమని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పాల్వంచ పురపాలక సంఘం పరిధిలోని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గురువారం స్థానిక పెద్దమ్మగుడి వద్ద ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ తోకలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎటువంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా, నిజమైన పేదరికమే ప్రామాణికంగా లక్కీ డ్రా ద్వారా మొత్తం 360 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లు దక్కాలనే సంకల్పంతో అధికారుల సమక్షంలో ప్రజాప్రతినిధులు, ప్రజల ముందే ఈ ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. మిగిలిన అర్హులకు కూడా దశలవారీగా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. సొంత గూడు సమకూరిన లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూడటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పేదల మౌలిక వసతులు, నివాస సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, ఆర్డిఓ మధు, కార్పొరేషన్ కమిషనర్ కె సుజాత, తహసిల్దార్ దారా ప్రసాద్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో వడ్డే కొత్తపల్లి

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
- వర్షం వస్తే కరెంట్ గోవిందా
- దోమలు ఈగలతో నిద్ర లేకుండా ఉన్న గ్రామ ప్రజలు



**తొలి అక్షరం/పెద్దవంగర సెప్టెంబర్ 24:** మండలంలోని వడ్డేకొతపెల్లి గ్రామంలో నిన్న సాయంత్రం కురిసిన వర్షం నుండి రాత్రి 10 గంటలకు పోయిన కరెంటు ఈరోజు వరకు కూడా రాలేదు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గ్రామ ప్రజలు దోమలు ఈగలు ఉండటానికి వర్షం ఉన్నందుకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని గ్రామ ప్రజలు తంగేళ్లపెల్లి మల్లికార్జున చారి. కేశబోయిన యాకయ్య. రామరాజు. కుమార్.సోంబాబు నవీన్.లక్ష్మి.యశోద.శ్రావణ్. శృతి. సాయి.మహర్షి. గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం తెలియచేసినారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవం




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 24:** రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కళాశాల ప్రధానాచార్యులు జగదీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో సేవా పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసూనాదేవి, వెంకట్ రెడ్డి, పున్నారావు, కిరణ్ కుమార్, కవిత, నిర్మల, రాజేశ్వరి, నరసింహారావు, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్ రావు, కరుణ, ఉమారాణి, శ్రవణ్, నాగమణి మరియు సేవా పథక నిర్వాహకులు అశోక్ కుమార్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజుపుత్ వాడలో అన్నదాన ప్రసాద వితరణ

- అన్నదాత రోహిత్ సింగ్‌ను అభినందించిన ఎమ్మెల్యే నాయిని



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10వ డివిజన్ రాజపూత్ వాడ గణపతి మండపం ఠాకూర్ రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న,ఠాగూర్ రోహిత్ సింగ్ ను,మరియు పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే అభినందిం చారు.గణపతిని పూజించి ఆరాధించే భక్తులకు అన్ని శుభాలు జరుగుతాయని ఆ భగవంతుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు.. .అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆ భగవంతున్ని ప్రార్థించి నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మాజీ తాజా కార్పొరేటర్ తోట వెంకన్న,శ్రీనివాస్ సింగ్ ఠాగూర్,చందు,సృజన్,సత్యనారాయణ సింగ్,రాజ్ కుమార్ సింగ్,బజరంగ్ సింగ్,కిషన్ సింగ్,సునీల్ సింగ్,తుమ్మటి విక్రమ్,దిలీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో 11 ఆహార భద్రతా కేసుల పరిష్కారం... 2.90 లక్షల జరిమానా

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 24:**ఖమ్మం జిల్లాలో ఆహార భద్రతా ప్రమాణాల అమలులో భాగంగా గౌరవనీయ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారి సమక్షంలో, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ సి. హెచ్. లోకేష్ గారి ఆధ్వర్యంలో నమోదైన 11 కేసులను పరిష్కరించి, సంబంధిత ఆహార వ్యాపార సంస్థలపై మొత్తం 2,90,000/- జరిమానా విధించారు. **జరిమానా విధించిన ముఖ్యమైన సంస్థలు:** రమేష్ ధాబా 1,00,000/-, హవేలీ 75,000/-, రిలయన్స్ రిటైల్ 50,000/-, డిలైట్ మండీ 20,000/-, C²p20,000/-ఇతర కేసులు మిగిలిన జరిమానాఆహార వ్యాపార సంస్థలు పరిశుభ్రత, నాణ్యత మరియు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. FSSAI నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఖమ్మం జిల్లా ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు, నమూనాల సేకరణ మరియు అమలు చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ సి. హెచ్. లోకేష్ తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఖమ్మం జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు 41 మంది నామినేషన్ల దాఖలు..

**- ఎన్నికల అధికారి/జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్**

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 24:**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఖమ్మం జిల్లా శాఖ తదుపరి మేనేజింగ్ కమిటీ ఏర్పాటుకు సంబంధించి సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని, ఎన్నికలలో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి గురువారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించగా, మొత్తం 41 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి/ముఖ్య ప్రణాళికా అధికారి ఏ. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 25న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నట్లు, నామినేషన్ల ఉపసంహరణకు సెప్టెంబర్ 26న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు గడువు ఉన్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పోటీదారుల తుది జాబితాను సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 3.00 గంటలకు ప్రకటించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ను అక్టోబర్ 4, 2026న ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్థానిక టీటీడీసీ భవనం, ఇల్లందు క్రాస్ రోడ్ లో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా బానోత్ సురేష్ నాయక్ జన్మదిన వేడుకలు

**- లంబాడా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్**



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సేవాలాల్ సేన మాజీ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు కె. శ్రీహరి పాల్గొన్నారు. లంబాడా ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్‌తో పాటు ఉపాధ్యాయులు ముత్తినేని రమేష్ వర్మ, ఉడుగుల శ్రీకాంత్ గౌడ్, కొయ్యడ సుధాకర్ గౌడ్, వీరన్న తదితరులు పాల్గొని సురేష్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# లక్కీడ్రా విజేతకు శుభాకాంక్షలు తెలిపిన కొమ్ము రమేష్ యాదవ్



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 24:**
వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలోని సూర్య టాకీస్ పక్కన ఉన్న బీసీ కాలనీలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో లడ్డు లక్కీ డ్రా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్ లక్కీ డ్రా విజేత నారాయణగిరి సంతోష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు చొప్పరి శ్రీకాంత్, పసునూరి అఖిల్, రాజేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి కేంద్రీకృత నిర్ధారణ సేవలు







**2026లో 1.78 లక్షలకు పైగా పరీక్షలు**

**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 24:** ప్రభుత్వ వైద్య సేవలను బలోపేతం చేసే దిశగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం రోగులకు సకాలంలో, ఖచ్చితమైన నిర్ధారణ సేవలు అందిస్తోంది. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పర్యవేక్షణలో ఈ సేవలు కొనసాగుతున్నాయి.హీమటాలజీ, క్లినికల్ పాథాలజీ, సైటోపాథాలజీ, హిస్టోపాథాలజీ తదితర విభాగాల ద్వారా వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. 2026లో ఇప్పటివరకు 1.78 లక్షలకు పైగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. హీమటాలజీ విభాగంలో సీబీపీ, హీమోగ్లోబిన్, బ్లడ్ గ్రూపింగ్ తదితర పరీక్షల ద్వారా రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులను గుర్తిస్తున్నారు. సైటోపాథాలజీ ద్వారా ఎఫ్ఎన్ఏసీ, పాప్ స్మియర్ వంటి పరీక్షలతో కేన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు అవకాశం కలుగుతోంది. హిస్టోపాథాలజీ విభాగంలో బయాప్సీ పరీక్షల ద్వారా కణజాల ఆధారిత నిర్ధారణ చేస్తున్నారు.పిల్లలు, యువతలో థలసేమియా, సికిల్ సెల్ వ్యాధి వంటి హీమోగ్లోబినోపతీలను గుర్తించేందుకు పెరిఫరల్ బ్లడ్ స్మియర్ తదితర పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల ఫలితాల ఆధారంగా వైద్యులు సకాలంలో చికిత్స, రిఫరల్, ఫాలోఅప్ చర్యలు చేపడుతున్నారు. పాథాలజీ విభాగం అందిస్తున్న సేవలు వ్యాధుల ముందస్తు గుర్తింపు నుంచి చికిత్సా ప్రణాళిక వరకు రోగి కేంద్రీకృత వైద్య సేవల్లో కీలకంగా మారాయని అధికారులు తెలిపారు.

# పత్తిపాకలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ, సెప్టెంబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పత్తిపాక తండా, నెక్కొండ తండాకు చెందిన బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాగణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.మండల కాంగ్రెస్ నాయకులు లావుడ్య తిరుమల్ చౌహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కీ అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రెడ్లవాడ సహకార సంఘం చైర్మన్ ఆవుల శ్రీనివాస్, నెక్కొండ తండా సర్పంచ్ భానోత్ రవికుమార్, పిటకాల్‌బోడు తండా సర్పంచ్ బదావత్ సూర్యభాయ్, పత్తిపాక సర్పంచ్ సామ్యా నాయక్, రెడ్లవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత నాయకత్వ వికాసంలో జాతీయ సేవా పథకం కీలకం

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** యువతలో నాయకత్వ లక్షణాలు, సేవా స్ఫూర్తి, బాధ్యతాయుత పౌరసత్వాన్ని పెంపొందించడంలో జాతీయ సేవా పథకం కీలక పాత్ర పోషిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలో 360కి పైగా సేవా పథకం విభాగాలు, సుమారు 35 వేల మంది స్వచ్ఛంద సేవకులతో సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, విద్య, పరిశుభ్రత, నాయకత్వ వికాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు పురస్కారాలు సాధించామని తెలిపారు. మాజీ సమన్వయ అధికారి ఆచార్య ఆజ్మీర్ సీతారాం నాయక్ మాట్లాడుతూ సేవా పథకం తన జీవితంలో ప్రజాసేవకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. తెలంగాణ అకాడమీ అధ్యక్షుడు ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో జాతీయ సేవా పథకం కీలకమన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వపు స్వచ్ఛంద సేవకులు రూపొందించిన 'సేవా కులం' పాటను ఆవిష్కరించి, మాజీ అధికారులు, ప్రస్తుత అధికారులు, స్వచ్ఛంద సేవకులను సత్కరించారు. విద్యార్థుల పాటలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.




# భారతదేశ వ్యాప్తంగా కోటి గళాలతో గీతాలాపన

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** దేశవ్యాప్తంగా కోటి గళాలతో వందేమాతరం గీతాలాపన అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ విద్యా భారతి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25వ తేదీన హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు శ్రీ సరస్వతి శిశు మందిర్ వరంగల్ విభాగ్ అధ్యక్షులు సమ్మిరెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం వరంగల్ విభాగ్ అధ్యక్షులు ఏ సమ్మిరెడ్డి మాట్లాడుతూ నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు,పుర ప్రముఖులతో సుమారుగా 3,000 మందితో హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో సెప్టెంబర్ 25 వ తేదీ ఉదయం 10 గంటలకు వందేమాతరం 150 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా కోటి గళాలతో ఉదయం సరిగ్గా 11 గంటలకు గీతాలాపన చేయబడునని తెలిపారు.అధ్యక్షులు సమ్మిరెడ్డి,ప్రముఖ న్యాయవాది జితేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,విజయపాల్, శ్రీనివాసరెడ్డి, రాజయ్య,రమణ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మిన్నుముట్టిన గణేశ్ నిమజ్జనోత్సవం

- వైభవంగా శోభాయాత్ర
- భక్తిపారవశ్యంలో ఉప్పొంగిన కాలనీ
- హోరాహోరీగా లడ్డూ వేలం..రూ.45 వేలకు దక్కించుకున్న శిరీష
- సమైక్యతకు,సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నవరాత్రి వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబర్24:** పీర్జాదిగూడ పురపాలక సంఘం పరిధిలోని భవానీనగర్ కాలనీలో గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా సాగిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా ముగిశాయి.కాలనీ సంక్షేమ సంఘం (అసోసియేషన్) ప్రతినిధులు, భక్తులు సమష్టిగా నిర్వహించిన గణనాథుడి నిమజ్జనోత్సవం గురువారం భక్తిపారవశ్యం నడుమ కోలాహలంగా సాగింది.నిత్య ధూపదీప నైవేద్యాలు,శోభాయమాన ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం కాలనీవాసులు విఘ్నేశ్వరుడికి భావోద్వేగాల నడుమ ఘన వీడ్కోలు పలికారు. నిమజ్జన ఊరేగింపునకు ముందు నిర్వహించిన స్వామివారి దివ్య లడ్డూ ప్రసాదం వేలం పాట భక్తుల పోటీతో తీవ్ర ఉత్కంఠను రేకెత్తించింది. తీవ్ర పోటీ నడుమ కాలనీకి చెందిన శిరీష రూ.45వేలు సమర్పించి స్వామివారి లడ్డూను కైవసం చేసుకున్నారు.లంబోదరుడి ప్రసాదాన్ని దక్కించుకోవడం తమ కుటుంబానికి లభించిన మహద్భాగ్యమని, లంబోదరుని కృపతో కాలనీ అంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా శిరీష ఆకాంక్షించారు. లడ్డూ వేలం అనంతరం ప్రారంభమైన నిమజ్జన శోభాయాత్రతో భవానీనగర్ వీధులన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులు, సాంస్కృతిక సంప్రదాయాలతో ఆధ్యాత్మిక గీతాల నడుమ మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపులో పాలుపంచుకున్నారు. ఊరేగింపు మార్గమంతటా భక్తులు గణపతికి హారతులు పట్టి ప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ....ప్రతి ఏటా పూజా విధానంలో ప్రత్యేకతతో పాటు గణనాథుడి విగ్రహం ఎత్తును కూడా క్రమంగా పెంచుతున్నాం.ఇందులో భాగంగా ఈ ఏడాది 9 అడుగుల భారీ గణపతిని ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించాం. ఈ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకగానే కాకుండా కాలనీవాసుల మధ్య ఐక్యతను, సామాజిక సామరస్యాన్ని పెంపొందించే వేదికగా నిలిచాయి అని తెలిపారు. ఇదే సమైక్యతా స్ఫూర్తితో రాబోయే శ్రీదేవి (దుర్గా) నవరాత్రి ఉత్సవాలను సైతం కాలనీవాసులందరి భాగస్వామ్యంతో శోభాయమానంగా నిర్వహిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. విజయవంతం చేసిన కాలనీవాసులకు, భక్తులకు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ కార్మికుల హక్కుల రథసారథి పసుపులేటి మధు

- టిఎస్ఈఈ యూనియన్-327 (ఐఎన్టియూసి) తొర్రూర్ డివిజన్ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక
- రాష్ట్ర నాయకత్వం సమక్షంలో సమరశంఖం పూరించిన ఉద్యోగ నాయకులు
- ఆర్టీజన్లకు సర్వీస్ రూల్ సాధించే వరకు విశ్రమించేది లేదు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),సెప్టెంబర్24:** పోరాటాల గడ్డపై విద్యుత్ కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం-327 (ఐఎన్టియూసి) మరో బలమైన అడుగు వేసింది.తొర్రూర్ డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘ పోరాట పటిమ కలిగిన నాయకుడు పసుపులేటి మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తొర్రూర్ డివిజన్ యూనియన్ కార్యాలయంలో గురువారం హోరెత్తిన కార్యకర్తల జయజయాధ్వానాల మధ్య నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ ముగిసింది. యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాలా శ్రీధర్, కంపెనీ అధ్యక్షుడు పి.మహేందర్ రెడ్డి ఆశీస్సులతో కంపెనీ ఉపాధ్యక్షుడు కే. వీరసోములు, జిల్లా అధ్యక్షుడు సలుగు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాము వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ పాషా, డివిజన్ అధ్యక్షుడు కేశబోయిన బోజాలు సమక్షంలో డివిజన్ కమిటీ,కార్యకర్తలు ఏకగ్రీవంగా మధును ఎన్నుకుని తమ నాయకత్వంపై తిరుగులేని నమ్మకాన్ని పునరుద్ఘాటించారు. **పోరాటాలే ఊపిరిగా పనిచేస్తా: పసుపులేటి మధు** తనపై ఉంచిన విశ్వాసానికి ప్రాణమున్నంత వరకు కట్టుబడి ఉంటానని నూతన కార్యదర్శి పసుపులేటి మధు స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ...విద్యుత్ కార్మికుల సమస్యలపై నాయకుడు ఇనుగాలా శ్రీధర్ నేతృత్వంలో ఐక్య వేదిక ద్వారా యాజమాన్యాల గుండెల్లో నిద్రపోతున్నాం. ప్రాణాలకు తెగించి పనిచేసే మన ఆర్టిజన్ కార్మికులకు పూర్తిస్థాయి సర్వీస్ రూల్స్ సాధించే వరకు విశ్రమించేది లేదు. పెద్దల ఆదేశాలను శిరసావహిస్తూ తొర్రూర్ డివిజన్‌లో ప్రతి కార్మికుడికి అండగా నిలబడి, వారి హక్కుల కోసం సింహంలా పోరాడతా అని మధు పేర్కొన్నారు. డివిజన్ నాయకులు,వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నైజం సంక్షేమం..
# బీఆర్ఎస్ ధ్యేయం విధ్వంసం

- కూతుళ్ల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ కొండంత అండ
- గతంలో ఏడాదంతా ఎదురుచూపులు..నేడు 3-4 నెలల్లోనే చెక్కుల అందజేత
- కాంగ్రెస్ కు పేరొస్తుందనే బీఆర్ఎస్ కోర్టు కేసుల కుట్రలు
- 25 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), సెప్టెంబరు24:** పేదలకు మేలు చేయడమే కాంగ్రెస్ నైజమని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవడమే బీఆర్ఎస్ నైజమని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మండిపడ్డారు. గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో సికింద్రాబాద్ మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ... గతంలో కేసీఆర్ సర్కార్ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కు రావడానికి ఏడాదంతా నిరీక్షించాల్సి వచ్చేదని, కానీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న 3 నుంచి 4 నెలల్లోనే చెక్కులు మంజూరు చేస్తోందని స్పష్టం చేశారు.ఎమ్మార్వో సత్వరమే సంతకాలు పూర్తి చేసి ప్రభుత్వానికి పంపడం వల్లే పనులు వేగవంతమయ్యాయని చెప్పారు.

ప్రజా ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అసూయతోనే బీఆర్ఎస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేయించి చెక్కుల మంజూరులో ఆలస్యం అయ్యేలా కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. **పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం:** ప్రజా ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చాకే అర్హులైన ప్రతి పేదవానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని ఎమ్మెల్యే కొనియాడారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు, సామాన్యులు,ఆటో డ్రైవర్ల తిండి ఖర్చులు తగ్గించేందుకు చౌరస్తాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఆదుకుంటున్నామని తెలిపారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు..

# రామన్నపేటలో మళ్లీ దొంగ బాబాల హడావుడి

- ప్రజలారా.. అప్రమత్తంగా ఉండండి
- తొలి అక్షరం రిపోర్టర్, నోముల శంకర్, రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట, సెప్టెంబర్ 24:** రామన్నపేట మండలంలో దొంగ బాబాల ఆగడాలు మళ్లీ మొదలయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనారోగ్యంతో బాధపడుతున్న అమాయకులను లక్ష్యంగా చేసుకుని మూఢనమ్మకాల పేరుతో భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.'దేవత పట్టింది', 'ఇంట్లో ప్రత్యేక పూజ చేయాలి' అంటూ భయభ్రాంతులకు గురిచేసి నిమ్మకాయ, కొబ్బరికాయ, తాయెత్తుల పేరుతో రూ.700 నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొంటున్నారు.అనారోగ్య సమస్యలకు అర్హత కలిగిన వైద్యులను సంప్రదించాలని, మూఢనమ్మకాల పేరుతో డబ్బులు వృథా చేసుకోవద్దని ప్రజలకు సూచిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

# ప్రజాక్షేత్రంలో అలుపెరగని పోరాట యోధుడు
# పసుపులేటి మధు

- ప్రజా సేవలో చెరగని ముద్ర
- విద్యార్థి నాయకుడి నుంచి కార్మిక ప్రజానేత వరకు ప్రస్థానం
- టిఎస్ఈఈ యూనియన్-327(ఐఎన్టియూసి)
- తొర్రూర్ డివిజన్ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),సెప్టెంబర్24:** ప్రజాక్షేత్రంలో అలుపెరగని పోరాటం చేయడం ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తడం అందరికీ సాధ్యమయ్యేది కాదు.ఆశయాలు,సిద్ధాంతాలు, అంకితభావమే పసుపులేటి మధును ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలబెట్టాయి.విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ భావజాలానికి కట్టుబడి బహుజనులు, కార్మికుల హక్కుల కోసం నేటికీ పోరాడుతున్న ఆయన రాజకీయ,సామాజిక ప్రస్థానం ఎందరికో ఆదర్శనీయం. **విద్యార్థి ఉద్యమాల నుంచి విప్లవాత్మక నాయకత్వం** పోరాటాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే వరంగల్ గడ్డపై విద్యార్థి నాయకుడిగా పసుపులేటి మధు తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. **పిడిఎస్యూ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ (1992):** విద్యార్థి దశలోనే సమాజంలోని అసమానతలపై గళమెత్తి,విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి నిలిచారు. **ఎన్ఎస్యూఐ వరంగల్ జిల్లా కార్యదర్శి (2000):** విద్యార్థి కాంగ్రెస్ విభాగంలో కీలక బాధ్యతలు చేపట్టి, వేలాది మంది విద్యార్థులను కాంగ్రెస్ సిద్ధాంతాల వైపు ఆకర్షించడంలో ముఖ్య పాత్ర పోషించారు. కాంగ్రెస్ సిద్ధాంతకర్తగా,సామాజిక నేతగా బహుజనుల, వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చురుగ్గా పనిచేస్తూ మండల స్థాయిలో పార్టీకి బలమైన పునాది వేశారు. **తొర్రూర్ మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు (2002):** గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, బీసీ సామాజిక వర్గాల హక్కులు,సంక్షేమం కోసం విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలిచారు. **విద్యుత్ శాఖలో నిరుపమాన సేవలు..కార్మిక వర్గానికి భరోసా:** పదవుల కంటే ప్రజలు,కార్మికుల సంక్షేమమే ప్రాధాన్యంగా భావించిన మధు, ఉద్యోగ బాధ్యతల్లోనూ కార్మిక హక్కుల పోరాటాన్ని వీడలేదు. **విద్యుత్ శాఖలో చేరిక, ఐఎన్టియూసి సభ్యత్వం (2007):** విద్యుత్ డిపార్ట్‌మెంట్‌లో చేరిన తర్వాత, కాంగ్రెస్ అనుబంధ టిఎస్ఈఈ యూనియన్ 327 (ఐఎన్టియూసి) లో సభ్యత్వం తీసుకున్నారు. **కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (బి-2841) వరంగల్ జిల్లా అధ్యక్షుడు (2015):** ప్రాణాలకు తెగించి పనిచేసే విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు కోసం జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి పోరాటాలు నడిపారు. **తొర్రూర్ డివిజన్ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక:** సుదీర్ఘకాలంగా కార్మిక వర్గానికి అందిస్తున్న నిష్కళంక సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం-327 (ఐఎన్టియూసి అనుబంధం) తొర్రూర్ డివిజన్ కార్యదర్శిగా పసుపులేటి మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన యూనియన్ నాయకులకు, కార్మిక సోదరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.విద్యుత్ కార్మికుల హక్కుల సాధనకు, వారి సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉంటానని ఈ సందర్భంగా మధు స్పష్టం చేశారు.

# గణనాథుని ఆశీస్సులతో సర్వజన క్షేమం

### - వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్24:** ఆ విఘ్నేశ్వరుని దివ్య కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సకల సుఖసంతోషాలతో వర్ధిల్లాలి.. సకల విఘ్నాలు తొలగి ప్రతి ఇంటా మహోన్నత భవిష్యత్తు సిద్ధించాలి అని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ ఆకాంక్షించారు.గణేష్ చతుర్థి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పదకొండవ రోజు రాత్రి వివిధ నియోజకవర్గాల్లోని ప్రసిద్ధ గణపతి మండపాలను ఆయన సందర్శించి, ప్రజల క్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, కంటోన్మెంట్లోని శ్రీనివాసులు గార్డెన్, ఫిషర్ పుర, తాడ్బండ్ ప్రాంతాలలో కొలువుదీరిన లంబోదరునికి ఎమ్మెల్యే అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం సనత్ నగర్ పరిధిలోని రాంగోపాల్ పేట్, స్వప్నలోక్ కాంప్లెక్స్, ముషీరాబాద్



నియోజకవర్గంలోని పార్శిగుట్ట తదితర ప్రాంతాల్లోని గణపతి మండపాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రతి మండపం వద్ద నిర్వాహకులు, స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆత్మీయంగా ముచ్చటించారు. ఉత్సవాల నిర్వహణ తీరును అడిగి తెలుసుకుంటూ భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ధర్మ పరిరక్షణకు, ప్రజల మధ్య ఐక్యతకు ఈ నవరాత్రి ఉత్సవాలు నిదర్శనం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు,స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జనసేన శ్రేణులు సిద్ధం కావాలి

### ●ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్లాలి:రామారావు




**తొలి అక్షరం/ప్రొద్దుటూరు సెప్టెంబర్ 24:–** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ శ్రేణులు సమష్టిగా సిద్ధం కావాలని ఆ పార్టీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు ఏ. రామారావు పిలుపునిచ్చారు.ప్రొద్దుటూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ క్యాడర్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, జనసైనికులు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను పరిశీలించుకోవాలని సూచించారు. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఏ. రామారావు సూచించారు. పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకునేలా క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులకు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు రామాజీ ప్రసాద్, మంచాల సంజీవ్, మాదాసు మురళి, సుంకర మురళి, పి.ఓ.సి. కల్యాణ్ రెడ్డి, సేగిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి, మంచి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రకు రూ.లక్ష విరాళం

### ●గో సేవా మహా పాదయాత్రకు చేయూత ●పాదయాత్రకు వేద నవీన్ కుమార్ రూ.లక్ష విరాళం



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 24:** శ్రీ రుద్ర ఆర్యనాథన్ గో సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న పవిత్ర మహా పాదయాత్రకు వేద నవీన్ కుమార్ రూ. 1,00,000 విరాళం అందించారు. ఈ సందర్భంగా మహా పాదయాత్రకు సంబంధించిన ఆహ్వాన పత్రికను నిర్వాహకులు వేద నవీన్ కుమార్, వారి కుటుంబ సభ్యులను కలిసి అందజేసి, కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు. గో సేవ, అయ్యప్ప పాదయాత్ర సేవకు తనవంతు సహకారంగా వేద నవీన్ కుమార్ ఈ విరాళాన్ని అందజేశారు.దజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గో సేవ, ధర్మ పరిరక్షణ, సమాజ శ్రేయస్సు కోసం మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో అయ్యప్ప భక్తులు, గోభక్తులు, సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక్కరు పాదయాత్రలో పాల్గొని తమ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల భాగస్వామ్యంతో మహా పాదయాత్రను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**తొలి అక్షరం/చిట్వేలి సెప్టెంబర్ 24:–** నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (డి–వార్మింగ్ డే) నిర్వహించనున్న నేపథ్యంలో చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం.శివప్రసాద్ గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని 13 సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు,ఎంఎల్‌హెచ్‌పీలు ఆయా పాఠశాలలను సందర్శించి ప్రధానోపాధ్యాయులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని మాత్రలను అందుబాటులో ఉంచినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. విద్యార్థుల్లో నులిపురుగుల సమస్యను నివారించడం, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.నులిపురుగుల కారణంగా పిల్లల్లో ఆకలి తగ్గడం,రక్తహీనత, నీరసం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రభుత్వం నిర్వహిస్తున్న డి–వార్మింగ్ కార్యక్రమాన్ని పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.చిట్వేలి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సోఫియాకు ఆరోగ్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో పాఠశాలలు, తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.విద్యార్థులకు మాత్రల వినియోగంపై తగిన సూచనలు అందించి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్ బాషా,ఎంఎల్‌హెచ్‌పీ కల్పన,ఏఎన్ఎం లు మరియా రాణి, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, కన్యాకుమారి పాల్గొన్నారు.

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

### పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి



**తొలి అక్షరం/దేవనకొండ సెప్టెంబర్ 24:–** కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ మండల నాయకులు కే. భాస్కర్, బి. రామాంజనేయులు, సి. నరసింహులు డిమాండ్ చేశారు. గురువారం దేవనకొండ మండలంలోని నల్లచెలిమెల, కరివేముల, పి.కోటకొండ సచివాలయాల వద్ద సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన అరకొర వర్షాలతో రైతులు పత్తి, వేరుశనగ, కంది, ఆముదం, ఉల్లి, సజ్జ, టమోటా తదితర పంటలను సాగు చేశారన్నారు. పంటల సాగు కోసం బ్యాంకులు, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేశారని తెలిపారు. నాలుగు నెలలుగా వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని, ఉచితంగా పశు గ్రాసం అందించాలని కోరారు. ప్రతి కుటుంబానికి కరువు సాయంగా రూ.20 వేల ఆర్థిక సహాయం అందించాలని, కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం వర్తింపజేయాలని అన్నారు.ఉపాధి హామీ పనులు విస్తృతంగా కల్పించి వలసలను నివారించాలని, రోజువారీ కూలి రూ.700 చెల్లించాలని, గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్

### - టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



**తొలి అక్షరం/పత్తికొండ సెప్టెంబర్ 24:–** ప్రమాదంలో మృతిచెందిన టీడీపీ కార్యకర్త కౌరేటి మహేష్ కుటుంబానికి పార్టీ తరఫున మంజూరైన రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ గురువారం అందజేశారు. పత్తికొండ టీడీపీ కార్యాలయంలో మహేష్ తండ్రి కౌరేటి రామాంజనేయులుకు చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆరు నెలల క్రితం పాత మిద్దె పక్కన పునాది తీస్తుండగా జరిగిన ప్రమాదంలో మహేష్ మృతిచెందడం బాధాకరమన్నారు. మహేష్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు పార్టీ ప్రమాద బీమా ద్వారా రూ.5 లక్షల సహాయం అందించినట్లు తెలిపారు.మహేష్ కుటుంబానికి బీమా పరిహారం అందేలా కృషి చేసిన టీడీపీ యువ నాయకుడు వాకిటి రాహుల్ యాదవ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో బోయని కిష్టన్న, రాఘవేంద్ర, నెట్టికల్లు, రామాంజనేయులు, వీరేష్, మైలారప్పతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 629 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ రిహార్సల్స్

### ట్రైనీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పరేడ్‌ను పరిశీలించిన ఎస్పీ,కమాండెంట్








**తొలి అక్షరం/కర్నూలు సెప్టెంబర్ 24:** కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ 2వ బెటాలియన్ పరేడ్ మైదానంలో 202526 బ్యాచ్‌కు చెందిన 629 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ రిహార్సల్స్ గురువారం నిర్వహించారు. ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో శిక్షణ పొందిన 430 మంది, కర్నూలు డీటీసీలో శిక్షణ పొందిన 199 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు.ఈ నెల 26న జరగనున్న ప్రధాన పాసింగ్ ఔట్ పరేడ్‌కు సంబంధించి నిర్వహించిన రిహార్సల్స్‌ను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ పరిశీలించారు. ట్రైనీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రధాన కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, ట్రైనీ పోలీసులకు పలు సూచనలు చేశారు.శిక్షణ సమయంలో ప్రతిభ కనబరిచిన ట్రైనీ కానిస్టేబుళ్లకు ఎస్పీ, కమాండెంట్ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే ట్రైనీలకు శిక్షణ అందించడంతో పాటు విశేష సేవలందించిన శిక్షకులు, పోలీసు అధికారులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ నెల 26న జరిగే ప్రధాన పాసింగ్ ఔట్ పరేడ్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు, అసిస్టెంట్ కమాండెంట్లు వెంకటరమణ, బాషా, వెంకటశివుడు, డీటీసీ వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, డీఎస్పీలు ఓబులేసు, సుధాకర్ రెడ్డి, సీఐలు విక్రమసింహ, శేషయ్య, తేజామూర్తి, శ్రీధర్, మన్సురుద్దీన్, వెంకటకృష్ణారెడ్డి, లక్ష్మయ్యతో పాటు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేంపల్లె పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐఏఎస్ అధికారి చేతన్



**తొలి అక్షరం/వేంపల్లె సెప్టెంబర్ 24:–** వేంపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలకులు, ఐఏఎస్ అధికారి టీఎస్ చేతన్ పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా వేంపల్లి మండలంలోని నందిపల్లి పీ ఎస్ –217, వేంపల్లిలోని రాజీవ్ నగర్ 230, 231 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (సర్ ) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు ,ఓటర్ లిస్ట్,వారం 6, 7, 8 క్లైమ్ లను ఆయన పరిశీలించారు.అలాగే ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లతో నేరుగా మాట్లాడి సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, వేంపల్లి తహసిల్దార్ జల్లా శివ శంకర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శీలా లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్-15 ఆసియాకప్ పోటీలకు వరంగల్ క్రీడాకారిణి ఎంపిక



హనుమకొండ చౌరస్తా : అండర్-15 ఆసియాకప్ పోటీల్లో ఇండియన్ సాఫ్ట్‌బాల్ జట్టులో ఆడేందుకు వరంగల్ క్రీడాకారిణి వేల్పుల సాయివర్షిని ఎంపిక అయ్యింది. చైనాలో అక్టోబర్ 12 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న 5వ అండర్-15 ఉమెన్స్?? సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆమె పాల్గొననుందని హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్ తెలిపారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలవడంతో ఆమె క్రీడాకారిణిని అభినందించారు. సీపీ మాట్లాడుతూ ఇండియన్ టీంకు సాయివర్షిని ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. సాయివర్షినినీ క్రీడాకారిణిగా ఎదిగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, కోచ్ పోలేపాక వినయ్ , సాయివర్షిని తండ్రి అనిల్, అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్ ఉన్నారు.

# మిక్స్‌డ్ రీలేలో రజతం.. మారథాన్‌లో సీమకు చరిత్రాత్మక కాంస్యం..!

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. ఐదో రోజు షూటర్లు వెండి వెలుగులు విరజిమ్మగా.. అథ్లెట్లు కూడా పోడియంపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. పది వేల మీటర్ల పరుగులో సీమా కుమారి కంచు మోత మోగించింది. సీమ కాంస్యం అందుకున్న ఇరవై నిమిషాల్లోనే మిక్స్‌డ్ రీలే(4ఐ400 మీటర్ల) ఫైనల్లో భారత బృందం రజతం ఒడిసిపట్టింది. ఫలితంగా భారత్ ఖాతాలో 17 పతకాలు చేరాయి.జపాన్‌లోని నగోయలో జరుగుతున్న పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు పతకపోరులో దూసుకెళ్తున్నారు. మిక్స్‌డ్ రీలే (4ఐ400 మీటర్ల) విభాగంలో . మిక్స్‌డ్ విభాగం ఫైనల్లో పూవమ్మ రాజు, విశాల్ థెన్నరసు, విథ్యా రామరాజు, మను టీఎస్‌లు రెండో స్థానంతో రజతం గెలుపొందారు. గురువారం ఫైనల్లో.. విథ్యా, విశాల్ చిరుతలా పరుగెత్తారు. వీరి కృషి ఫలితంగా ఈ టోర్నీలో తమ రికార్డును కాపాడుకుంది మిక్స్‌డ్ రీలే బృందం. ఇదివరకు 2018లో స్వర్ణం, 2022 ఎడిషన్‌లో భారత టీమ్ రజతం గెలుపొందింది.




# పాకిస్థాన్‌తో ఆఖరి ఓవర్ థ్రిల్లర్.. ఆ ఉద్విగ్న క్షణాలకు 19 ఏళ్లు..!



పురుషుల టీ20 ప్రపంచకప్‌ను ఒకటి కాదు ఏకంగా మూడుసార్లు ముద్దాడింది భారత జట్టు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడం చిన్న విషయమేమీ కాదు. కానీ, అప్పుడప్పుడే పొట్టి క్రికెట్ వైపు అడుగులు పడుతున్న వేళ 'మెన్ ఇన్ బ్లూ' తొలిసారి ఈ ఐసీసీ ట్రోఫీని అందుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయమే. తొలిసారి నిర్వహించిన ఈ మెగా టోర్నీలో జులపాల ఎంఎస్ ధోనీ సారథ్యంలోని టీమిండియా అబ్బురపరిచే ఆటతో కప్‌ను ఒడిసిపట్టింది. అది కూడా ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో పాకిస్థాన్‌ను ఓడించి. టీమిండియా, ధోనీ ఘనతల్లో కలకాలం నిలిచిపోయిన ఈ మొట్టమొదటి పొట్టి వరల్డ్‌కప్ విజయానికి సరిగ్గా నేటితో 26 ఏళ్లు.క్రికెట్‌లో ఇప్పుడు టీ20లదే హవా. బ్యాటర్ల వీరకొట్టుడు, ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్.. అబ్బో ఈ ఆట ఇచ్చే కిక్కే వేరు. అయితే.. 2007లోనే క్రికెట్ ప్రియులకు అసలు సిసలైన టీ20 మజాను పంచింది టీమిండియా. ఆ ఏడాది ఐసీసీ తొలిసారిగా ప్రవేశపెట్టిన పొట్టి వరల్డ్‌కప్‌ను సంచలన ఆటతో లేని ధోనీ సారథ్యంలోని భారత జట్టు గెలుపొందింది. సెమీస్‌కు ముందు ఇంగ్లండ్‌పై యువరాజ్ సింగ్ ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లతో చరిత్ర సృష్టించగా.. పాకిస్థాన్‌తో ఫైనల్ మరింత థ్రిల్‌నిచ్చింది. నరాలు తెగే ఉత్కంఠ రేపిన ఫైనల్లో జోగిందర్ శర్మ వేసిన ఆఖరి ఓవర్‌ను, శ్రీశాంత్ పట్టిన సూపర్ క్యాచ్‌ను భారత అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు.



# భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదు.. మమల్ని ఎదుర్కొనే అనుభవమూ లేదు..!

ఫిఫా వర్ల్డ్‌కప్ వేళ టీవీలకు అర్ధ రాత్రిళ్లు మేల్కొని టీవీలకు అతుక్కున్న భారతీయులు స్వదేశంలో బ్రెజిల్‌తో మ్యాచ్‌కోసం కోటి కళ్లతో ఎదురు చూస్తున్నారు. మాజీ ఛాంపియన్ అయిన ఈ దక్షిణ అమెరికా జట్టుతో ఫ్రెండ్లీ పోరు తమకు బోల్డెంత కిక్ ఇస్తుందని అనుకుంటున్నారు. విదేశీ స్టార్లను ప్రత్యక్షంగా చూసే రోజు సమీపిస్తుండగా బ్రెజిల్ కోచ్ కార్లో అన్సెలొట్టి సంచలన వ్యాఖ్యాలు చేశాడు. కోల్‌కతాలో అక్టోబర్ 3న జరుగనున్న మ్యాచ్‌ను ఉద్దేశించి గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదని అన్నాడు. సాకర్‌లో మనదేశం వెనకబడడానికి గల కారణాలను, కొత్తతరం ఆటగాళ్ల కోసం కీలక సూచనలు చేశాడు.భారత్, బ్రెజిల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు గడువు దగ్గరపడుతోంది. అక్టోబర్ 3వ తేదీన కోల్‌కతాలో ఇరుజట్లు ఫ్రెండ్లీగా తలపడనున్నాయి. ఈ బిగ్ మ్యాచ్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు బ్రెజిల్ కోచ్ కార్లో అన్సెలొట్టి త్వరలోనే భారత్ రానున్నాడు. కోల్‌కతాను చూసేందుకు ఆతృతగా ఉన్నానని పేర్కొన్న కార్లో.. భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదంటున్నాడు. బ్రిస్బేన్‌లో మీడియాతో మాట్లాడిన కార్లో బ్రెజిల్‌లో అంతులేనంతగా ఫుట్‌బాల్ సంస్కృతి ఉందని చెప్పాడు. కానీ, ప్రపంచ స్థాయి జట్లను ఎదుర్కొనేంత అనుభవం టీమిండియాకు లేదని ఆయన కుండబద్దలు కొట్టేశాడు.

# ముంబై ఇండియన్స్ గూటికి ఆర్సీబీ కోచ్.. మనోడి ట్రాక్ రికార్డు తెలుసా..!




ఫ్రాంచైజీ క్రికెట్‌లో అదరగొడుతున్న ముంబై ఇండియన్స్‌కు కొత్త హెడ్‌కోచ్ వచ్చేశాడు. మహిళల ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ ముంబై తదుపరి కోచ్‌గా ల్యూక్ విలియమ్స్ నియమితుల య్యాడు. కీట్లే లీసా స్థానంలో ఈ ఆస్ట్రేలియా దిగ్గజం త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నాడు. మహిళల క్రికెట్‌పై లోతైన అవగాహన, సుదీర్ఘ కోచింగ్ అనుభవమున్న విలియమ్స్ తమ జట్టును విజయవంతం చేస్తాడని ముంబై యాజమాన్యం భావిస్తోంది. కొత్త కోచ్‌గా అతడి నియామకాన్ని గురువారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ ప్రకటించింది.మహిళల ప్రీమియర్ లీగ్‌లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఐదో సీజన్‌లో కొత్త కోచ్ మార్గనిర్దేశనంలో ఆడనుంది. కీట్లే లీసా స్థానంలో ల్యూక్ విలియమ్స్ ముంబై హెడ్‌కోచ్‌గా నియమితులయ్యాడు. డబ్ల్యూపీఎల్‌లో ఆర్సీబీ తొలిసారి ట్రోఫీని ముద్దాడడంలో కీలకమైన విలియమ్స్ ఇకపై ముంబై విజయాల్లో భాగం కానున్నాడు. మహిళల బిగ్‌బాష్ లీగ్‌లోనూ అతడు స్ట్రయికర్స్ జట్టును వరసగా రెండుసార్లు (2022, 2023) ఛాంపియన్‌గా నిలిపాడు.

# బీసీసీఐతో దోస్తీ.. టీమిండియా టైటిల్ స్పాన్సర్‌గా 'ముత్తూట్ ఫిన్‌కార్ప్'..!




ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ పంట పండనుంది. బంగారంపై రుణాలతో అందరికీ చేరువైన ఈ సంస్థ భారత క్రికెట్ నియంత్రణ మండలితో దోస్తీకి సిద్ధమైంది. పలు సంస్థలను వెనక్కి నెట్టి భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులు దక్కించుకుందీ సంస్థ. వచ్చే రెండేళ్ల పాటు టీమిండియా జెర్సీలపై ముత్తూట్ పేరు తళుక్కుమననుంది. 'బ్లూ ముత్తూట్' పేరుతో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుందీ కంపెనీ. అయితే.. స్వదేశంలో టీమిండియా ఆడే మ్యాచ్‌లకు మాత్రమే పరిమితం కానుందని సమాచారం.క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ప్రస్తుతం ద్వైపాక్షిక సిరీస్‌లో భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌గా కంపా, ఎస్‌బీఐ లైఫ్, చాట్‌జీపీటీలు ఉన్నాయి. ఇప్పుడు వీటి సరసన ముత్తూట్ ఫిన్‌కార్ప్ కూడా చేరనుంది. రెండేళ్ల కాలానికి బీసీసీఐతో ముత్తూట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. అంటే.. 2028 మార్చి 31 వరకూ ఈ హోదాలో కొనసాగనుందీ కొచ్చికి చెందిన ఫైనాన్స్ కంపెనీ. అయితే.. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

# దిల్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్.. కొరియాపై భారత్ విక్టరీ



టోక్యో: ఆసియా క్రీడల హాకీ ఈవెంట్‌లో ఇండియా దుమ్మురేపుతోంది. పూల్ ఏ నుంచి భారత జట్టు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఇవాళ దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా 8-2 గోల్స్ తేడాతో నెగ్గింది. భారత స్ట్రయికర్ దిల్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దిల్‌ప్రీత్‌తో పాటు అభిషేక్, శిలానంద్ లక్రా, సుఖ్‌జీత్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, రాజిందర్ సింగ్ కూడా గోల్స్ చేశారు. ఆసియా గేమ్స్ చరిత్రలోనే తొలిసారి దక్షిణ కొరియాపై ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ఇండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ విక్టరీతో ప్రస్తుతం పూల్ ఏ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శనివారం జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు జపాన్‌తో భారత్ తలపడనున్నది.

# మిక్స్‌డ్ టీమ్ స్కీట్‌లో కాంస్యం గెలిచిన అనంత్ జీత్, పరినాజ్




న్యూఢిల్లీ: జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఇండియాకు మరో పతకం వచ్చింది. షూటింగ్‌కు చెందిన మిక్స్‌డ్ టీమ్ స్కీట్ ఈవెంట్‌లో భారత జోడి అనంత్ జీత్ సింగ్ నరూకా, పరినాజ్ ధలీవాల్.. పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఆ బృందానికి కాంస్య పతకం వచ్చింది. ఫైనల్ రౌండ్‌లో ఇండియన్ జోడి 44 పాయింట్లు స్కోరు చేసి మూడవ స్థానంలో నిలిచింది. ఆరు సిరీస్‌ల గేమ్‌లో ఇద్దరూ మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. ఓపెనింగ్ సిరీస్‌లో 14, 21, 29, 36 స్కోరు చేసిన ఆ జంట ఓ దశలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ చివరి రౌండ్‌లో 44 పాయింట్లు స్కోరు చేసి బ్రాంజ్ పతకాన్ని సొంతం చేసుకున్నారు. 138 సగటు స్కోరుతో అనంత్ జీత్, పరినాజ్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. దీంతో ఆసియా క్రీడల్లో షూటింగ్ విభాగంలో భారత పతకాల సంఖ్య 8కి చేరింది. షూటింగ్ ఈవెంట్‌లో ఇండియాకు నాలుగు సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ దక్కాయి.

## 'జార్జ్ క్రిష్' కథానాయిక..

దర్శకుడు శ్రీను వైట్లతో హీరో శర్వానంద్ తొలిసారి సినిమా చేస్తున్నారు. వీరి కాంబోలో 'జార్జ్ క్రిష్' సినిమా పండుగ సీజన్‌లో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరించనుంది. ఏటీవీ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తుండగా, అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 14న సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమాలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'కపుల్ ఫ్రెండ్లీ' తో సూపర్ హిట్ అందుకున్న మానస వారణాసి ఇందులో శర్వానంద్‌కు జోడీగా కనిపించనున్నారు. టైటిల్ పోస్టర్‌ను బట్టి సినిమాలో లవ్ స్టోరీకి కీలక ప్రాధాన్యత ఉండబోతోంది. మానస పాత్ర కథలో కీలకంగా ఉండనుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రేపు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.





## విడుదల తేదీ వాయిదా

హీరో వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతున్న వినోదాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం -- ఏకే47' విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. వినోదం, కుటుంబ భావోద్వేగాల సమ్మేళనంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు.

## 'పారడైజ్' సినిమా.. కేసీఆర్ పాత్రలో ఆకట్టుకున్న ప్రియదర్శి



హైదరాబాద్ : నాని హీరోగా నటించిన 'ది ప్యారడైజ్' సినిమా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ సందడి చేస్తోంది. ముఖ్యంగా ప్రియదర్శి పోషించిన ఎమ్మెల్యే శంకర్ పాత్రపై చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో ప్రియదర్శి తెలంగాణ రాజకీయ నాయకుడిని పోలిన గెటప్‌లో కనిపించినట్లు అభిమానులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆయన హావభావాలు, మాటతీరు, తెలంగాణ యాస ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.కొన్ని సన్నివేశాల్లో మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పోలినట్లు అనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కేసీఆర్ ప్రసంగాల్లో కనిపించే శైలి, బాడీ లాంగ్వేజ్‌ను గుర్తు చేసేలా ప్రియదర్శి నటన ఉందంటూ అభిమానులు పోస్టులు చేస్తున్నారు. సినిమాలో ఆయన పాత్ర ఎలా సాగుతుంది? ఎలాంటి సన్నివేశాల్లో కనిపిస్తారు? అన్నది తెరపై చూడాల్సిందే. అయితే సినిమా విడుదలైన వెంటనే ప్రియదర్శి పాత్రకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



## 'ఆ రోజు నాకు రెండో జీవితం దక్కింది'.. ఐదేళ్ల క్రితం ప్రమాదాన్ని గుర్తుచేసుకున్న సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ జీవితంలో 2021 సెప్టెంబర్ నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రమాదం నుంచి క్రమంగా కోలుకుని మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఆ ప్రమాదం జరిగి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సాయి దుర్గా తేజ్ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితం ఇదే రోజున తనకు జీవితంలో రెండో అవకాశం లభించిందని సాయి దుర్గా తేజ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు అందించిన అండ తన కోలుకునే ప్రయాణంలో ఎంతో కీలకంగా నిలిచిందని చెప్పారు. వారి ప్రేమ, ప్రార్థనలు, సందేశాలు తనకు కష్టమైన రోజుల్లో ముందుకు సాగేందుకు బలాన్ని ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు.ప్రమాదంలో ఎదురైన గాయాల నుంచి తాను దాదాపు 90 శాతం వరకు కోలుకున్నానని సాయి దుర్గా తేజ్ తెలిపారు. అయితే మాటతీరు సహా కొన్ని విషయాల్లో ఇంకా పూర్తిగా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కోలుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టమైన ప్రతి రోజు, ఎదురుదెబ్బ తగిలిన ప్రతి సందర్భం, వదిలేయడం సులభంగా అనిపించిన ప్రతి క్షణంలోనూ మీ ప్రేమే నాకు బలాన్ని ఇచ్చింది. ఐదేళ్ల తర్వాత కూడా నేను నిలబడి ఉన్నాను. పోరాడుతున్నాను.

## 'కర్ణ'గా రాఘవ లారెన్స్

పెన్ మూవీస్ అధినేత జయంతి లాల్ గడా సమర్పణలో.. ఆర్‌వీ స్టూడియోస్, శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్ అసోసియేషన్‌లో.. దర్శకుడు రమేష్ వర్మ నుంచి ఐదు భాషల్లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా ఎపిక్ 'కర్ణ'. మహాభారతంలోని మహా వీరుడు కర్ణుడి మహాగాథ మరో సారి ఆవిష్కృతం కానుంది. ఈ మహా యోధుడి పాత్రలో నటుడు రాఘవ లారెన్స్ నటిస్తున్నారు. దర్శకుడు రమేష్ వర్మ తనదైన విజన్‌తో ఈ పురాణగాథను భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు. రూ.150 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో రూపొందుతోంది. ఐదు భాషల్లో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక ఎపిక్.. అత్యున్నత నిర్మాణ విలువలు, భారీ సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులకు ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు సిద్ధమవుతోంది. భారీ సెట్స్, అద్భుతమైన వరల్డ్ డిజైన్స్, భారీ



యాక్షన్ సన్నివేశాలు, అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్‌తో 'కర్ణ' ప్రపంచాన్ని ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో ఆవిష్కరి స్తున్నారు. మహాభారత కాలం నాటి రాజ్యాలు, యుద్ధభూ ములు, భారీ యుద్ధ సన్నివేశాలు.. ఇలా ప్రతి అంశాన్ని అత్యంత గ్రాండ్‌గా రూపొంది స్తున్నారు. నిజమైన సెట్స్ వైభవానికి అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ.. ప్రేక్షకులను కర్ణుడి ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు.